ఘనంగా ప్రారంభమైన చీర్యాల శ్రీ లక్ష్మీనృసింహస్వామి పంచదశ వార్షిక బ్రహ్మోత్సవాలు

చీర్యాల శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామి వారిని ఊరేగింపుగా తీసుకెలుతున్న ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ

కీసర,ఏప్రిల్14,ప్రభాతవార్తః
చీర్యాల లక్ష్మీనృసింహ్మస్వామి పంచదశ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమైనాయి.ఆలయంలో ఉదయం స్వామివారికి ఉత్సవ ప్రారంభస్నపనముతో పూజా కార్యక్రమాలు ప్రారంభమైనాయి,సాయంత్రం ఆలయ చైర్మన్ మల్లారపుయ లక్ష్మీనారాయణ ఇంటి నుండి స్వామి వారి గ్రామోత్సవం ఉరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్లారపు ఇందిర,ఆలయ పౌండర్ ట్రస్టీ మల్లారపు శ్రీహరిగౌడ్,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు తరాలకు దిక్సూచీ అంబేద్కర్

న-అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి మల్లారెడ్డి

కీసర,ఏప్రిల్14,ప్రభాతవార్తః
భవిష్యత్తు తరాలకు అంబేద్కర్ దిక్సూచీ లాంటివాడని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని గోదుమకుంట గ్రామంలో అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి ఆద్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో నూతనంగా ఏర్పాటు విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివక్ష,అంటరానితనం అనే సమస్యకు గాంధీ సామాజిక,సాంస్కృతిక పరిష్యారాలతో అంబేద్కర్ విభేదించి అంటరాని కులాలు ఆర్థికంగా,రాజకీయంగా బలపడనిదే వారి సమస్యలకు సమగ్రమైన పరిష్కారం దొరకదని భావించాడన్నారు.భారతదేశంలో రాజ్యాంగ రచన కమిటీ ఏర్పడినప్పుడు అత్యంత అర్హత కలిగిన వ్యక్తిగా రచన కమిటీకి అధ్యక్షత వహించాడన్నారు.ప్రపంచంలోని చాలా దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి మనదేశ పరిస్థితులకు అనుగుణంగా అన్ని వర్గాల ప్రజల అకాంక్షలను రాజ్యాంగంలో చేర్చి "భారత రాజ్యాంగ పితగా" పేరు పొందాడన్నారు.బడుగు బలహీన వర్గాలతో పాటు అణచివేయబడిన ఇతర కులాలకు సైతం సామాజిక,ఆర్థిక,రాజకీయ న్యాయాన్ని సాధించడానికి రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులను,రిజర్వేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టి వారిని ఉన్నతీకరించాడన్నారు.నగరంలో భారతదేశంలోనే ఎక్కడా లేని నంబర్‌వన్‌గా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం కేసీఆర్ ఆవిష్కరిచడం అభినందనీయమన్నారు.యువత అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని కోరారు.సచివాలయానికి కూడా సీఎం కేసీఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం అభినందనీయమన్నారు.కుల మతాలు భేదాలు లేకుండా మనమందరం బ్రతకాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ,ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు,ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్,వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్,చీర శేఖర్,చీర రజిత మహేష్,సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి,తాండూరి సంధ్య దశరథ,నాచారం పద్మ,మంచాల స్వరూప పెంటయ్య,జంగం శివలింగం,కో ఆప్షన్ సభ్యులు,స్టాండింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గోదుమకుంటలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి మల్లారెడ్డి,సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

టీపిసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని కలిసిన మండల నాయకులు

బొంరాస్‌పేట్,ఏప్రిల్14,ప్రభాతవార్త ః తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ(టీపిసీసీ) అధ్యక్షులు,ఎంపి రేవంత్‌రెడ్డిని బొంరాస్‌పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిములు గౌడ్,నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లోని అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని వారు తెలిపారు. మండల ప్రజలకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలను తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమయ్యగౌడ్,బంద్యప్ప గౌడ్,బాబ్యనాయక్,పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన మండల నాయకులు.

అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

అంబేద్కర్ జయంతి పాల్గొన్న కలెక్టర్ నారాయణరెడ్డి,ప్రజాప్రతినిధులు

అంకుశాపూర్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి.

వికారాబాద్‌లో....
ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : భిన్న సంస్కృతులు, విభిన్న భాషలు ఉన్నప్పటికి మన దేశ అభివృద్ధికి మంచి రాజ్యాంగాన్ని అందించిన మహా నాయకుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కొనియాడారు.శుక్రవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి పురస్కరించుకొని రైల్వే స్టేషన్ దగ్గర ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల సందర్భంగా బిసి కమిషనర్ సభ్యులు శుభప్రద్ పటేల్,జడ్పివైస్ చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిగురాలపల్లి మంజుల రమేష్‌లతో పాటు జిల్లా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ....సమాజంలో సమాన అవకాశాలు,అభివృద్ధికి మన రాజ్యాంగం ఎంతో దోహదపడుతుందని అన్నారు.విద్యావంతులు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తూ సమాజంలో మార్పు కోసం పాటుపాడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 10లక్షల రూపాయల నుండి కోటి రూపాయల వరకు సబ్సిడి లేని రుణాలు పొందేందుకు అవకాశం ఇచ్చిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా పోటీ పరీక్షలకు తర్ఫీదు ఇచ్చి ఉద్యోగాలు వచ్చే విధంగా ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని దీనివల్ల నిరుద్యోగులు ఉద్యోగాలు సంపాదించడంతో కుటుంబాలు బాగుపడతాయని ఆయన అన్నారు.వ్యవసాయ రంగంలో ఉద్యానవన పంటలతో పాటు అనుబంధ రంగాల్లో రాణించేందుకు ముందుకు రావాలని కలెక్టర్ కోరారు.జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా చేయి చేయి అందుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.అనంతరం బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్,మున్సిపల్ చైర్‌పర్సన్‌లు మాట్లాడుతూ..అంబేద్కర్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్,జయంతి మున్సిపల్ కౌన్సిలర్ సురేష్,ఉత్సవాల కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు జగదీష్, నర్సింలు,దళిత సంఘాల నాయకులు అనంతయ్య, భీమయ్య,దేవదాస్, పెండ్యాల అనంతయ్య,అడ్వకేట్ ఆనంద్,రామచంద్రయ్య, మల్లేష్ ఉత్సవ కమిటీ కార్యవర్గ సభ్యులు నాయకులు రత్నా రెడ్డి, కిషన్ నాయక్,జిల్లా డిఎస్సిడబ్ల్యూఓ మల్లేష్,డిబిసిడబ్ల్యూఓ ఉపేందర్,అడిషనర్ ఎస్పీ మురళీధర్,వికారాబాద్ ఆర్డిఓ విజయ్ కుమారి, వివిధ రాజకీయ పార్టీ నాయకులు దళిత సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తెలంగాణ సాంస్కృతి సారుదుల ఆట పాటలతో ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఘట్‌కేసర్‌లో....
ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త: భారత రాజ్యాంగాన్ని మనకు ప్రసాదించిన గొప్పవ్యక్తి అంబేద్కర్ జయంతి రోజున కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం గొప్ప అనుభూతిని ఇస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్‌లో శుక్రవారం స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కారణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి కొబ్బరికాయ కొట్టి పూజలు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయినటు వంటి అంబేద్కర్ ఆశయ సాధన కొరకు కృషి చేద్దామని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత ఆశించినట్టుగా సీఎం కేసీఆర్ దళితులకు పలు పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాడని అన్నారు. విగ్రహావిష్కారణ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కొమ్మిడి జలజ, ఎంపీటీసీ కొమ్మిడి శోభారాణి, ఉప సర్పంచ్ చింతకింది బాలమణి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు డొంకెని బిక్షపతి, అవుశాపూర్ గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, ఎఫ్ఎస్‌సీఎస్ డైరక్టర్ ధర్మారెడ్డి, నాయకులు మేకల నర్సింగ్‌రావు, కొమ్మిడి సత్యనారాయణ రెడ్డి, అర్ర బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చింతల గోపాల్ రెడ్డి, గంగిశంకర్, చింతకింది వేణుగోపాల్, ఎరుకల దుర్గారాజు, గొబ్బిరి మన్యం, కే. వీరేశం, బోడిగే శ్రీనివాస్ గౌడ్, కె. గణేశ్, బజార్, శ్రీకాంత్, బీజేపీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌కుమార్, కొమ్మిడి దామోదర్ రెడ్డి, పిట్టల రాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి సంధర్భంగా ఆమనగల్లుకు చెందిన విద్యార్థి విడియాల సాయినివాస్ డా.బిఆర్. అంబేద్కర్ వేషధారణలో ముస్తాబై చూపరులను ఆకట్టుకున్నాడు.

చేవెళ్ల మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,ఎంపిపి విజయలక్ష్మి,జడ్పిటిసి మాలతి, సర్పంచ్ శైలజ, వైస్ ఎంపిపి శివప్రసాద్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు గణ్ణల నర్సింలు, దండు సత్యనారాయణ, బూరాన్ నర్సింలు,మర్పల్లి క్రిష్ణారెడ్డి, బూరాన్ వికలయ్య, గంగి యాదయ్య,బూరాన్ రమేష్,పోట్ల దయాకర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ తదితరులు

అన్నా... అంతా మన మంచికే

- స్వలాభం కోసం పార్టీ వీడే వారిని అస్సలు పట్టించుకోవద్దు
- రాయికల్ సర్పంచ్, ఎంపీటీసీ, ఉప సర్పంచ్ తదితరులు వీర్లపల్లికి భరోసా

షాద్‌నగర్, ఏప్రిల్ 14, (ప్రభాతవార్త) :
శంకర్ అన్నా.... అంతా మన మంచికే జరిగిందిలే అన్న... స్వలాభం కోసం స్వార్థంతో పని చేసే నాయకులు పార్టీలో ఉంటే ఎంత...? లేకపోతే ఎంత...? అంటూ రాయికల్ సర్పంచి కృష్ణయ్య, ఎంపీటీసీ అరుణ వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచి రాకేష్‌రెడ్డి తదితరులు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్‌కు మద్దతుగా ఉంటూ భరోసా ఇచ్చారు. శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ మండలం రాయికల్ గ్రామ పంచాయతీ పరిధిలో అంబేద్కర్ విగ్రహం వద్ద సర్పంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్‌ను ముఖ్యఅతిథిగా సర్పంచి, ఎంపీటీసీ, ఉప సర్పంచి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వీర్లపల్లి శంకర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... ఇంతింతై ఒటుడింతై అన్నట్లు ఎదిగిన ఆశన్న గౌడ్ తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీలో ఎదిగి నేడు ఆ పార్టీ నాయకుడిపైనే అబాండాలు వేసి తన స్వలాభం కోసం వేరొక పార్టీకి వెళ్లడం సిగ్గుచేటని నాయకులు మండిపడ్డారు. ఎంతో భవిష్యత్తును ఇచ్చిన పార్టీని విమర్శించడం సబబు కాదన్నారు. నీ రాజకీయ భవిష్యత్తు కోసం, నీ స్వార్థం కోసం పార్టీని వీడుతూ శంకర్ అన్న పై అబాండాలు వేయడం సిగ్గు చేటని, ఇలాంటి అవాకులు చవాకులు భవిష్యత్తులో మల్లీ వేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని పలువురు నాయకులు తీవ్ర స్థాయికలో హెచ్చరించారు. పార్టీ నుంచి కేవలం ఒకరు ఇద్దరు మాత్రమే వెళ్లారని, గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు అలాగే ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ ఇంకా పటిష్టంగానే ఉందని వారు ఖారాకండిగా చెప్పారు. రాబోయే రోజుల్లో శంకర్ అన్న వెంటే పార్టీ కార్యకర్తలు నడుస్తారని, పార్టీకి వెన్నుదన్నుగా ఉంటారని వారు పేర్కొన్నారు. ఆశన్నగౌడ్ వెంట ఎవరు వెళ్లడం లేదని, చుట్టుపక్కల గ్రామాల్లో సహితం ఎవరు అతని వెంట వెళ్లే పరిస్థితి లేదని సర్పంచి, ఎంపీటీసీలు అన్నారు. చివరగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... భారతదేశంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే నేడు అందరు స్వేచ్ఛ స్వతంత్రంగా జీవనం వెళ్లదీస్తున్నామని, దేశ భవిష్యత్తుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన సేవలు వేలకట్టలేమని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్తకు స్వేచ్ఛ ఉంటుందని, ఎంతో మంది కార్యకర్తలను గొప్ప నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, ఎంతో మందిని ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎమ్మెల్యేలను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, పార్టీ ద్వార లాభ పడి వెళ్లిపోయిన వారే ఉన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాదయ్యయాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, రాయికల్ సర్పంచి కృష్ణయ్య, ఎంపీటీసీ అరుణ వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచి రాకేష్‌రెడ్డి, ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘు, ఫరూఖ్‌నగరన మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ సుదర్శన్, రాయికల్ గ్రామ వార్డు సభ్యులు శ్రీను, చంద్రయ్య, లాలీ, రాధమ్మ, బాలయ్య, పుష్పమ్మ, గ్రామ పెద్దలు యాదయ్య, కిష్టయ్య, నర్సింలు, శ్రీకాంత్, సురేష్, వేణు, ప్రశాంత్ రాజు, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వీర్లపల్లి శంకర్‌కు అండగా గ్రామం ఉంటుందని తెలుపుతున్న గ్రామస్థులు

ఆస్తి కోసం తండ్రిని చంపిన నిందితుల రిమాండ్

విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీను

వికారాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:
మున్సిపల్ పరిధిలోని రామయ్యగూడలో ఆస్తి కోసం కన్న తండ్రినే దారుణంగా హత్య చేసిన సంఘటన పాఠకులకు విధితమే. ఈ విషయమై వికారాబాద్ సీఐ టంగుటూరి శ్రీను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. వికారాబాద్ పట్టణం రామయ్యగూడ కాలనీకి చెందిన వడ్డె వెంకటప్ప(65) కు ఇద్దరు భార్యలు. మొదటి భార్య పోచమ్మకు ఒక కుమార్తె ఉండగా, రెండో భార్య సత్యమ్మకు కొడుకులు రాములు, శ్రీనివాస్, మరో కుమార్తె ఉన్నారు. పొచమ్మ, సత్యమ్మలు సొంత అక్కచెల్లెళ్లు కాగా, గత కొద్ది రోజులుగా వెంకటప్ప పేరుపై ఉన్న ఇంటిని తమ పేర్లపై రాయాలని కొడుకులు రాములు, శ్రీనివాస్ లు తండ్రితో గొడవ పడ్డారు. దీంతో వెంటకప్ప తాను చనిపోయే వరకు ఇంటిని ఎవరి పేర్లపై రాయనని తెగేసి చెప్పాడు. దీంతో తండ్రిపై కొడుకులు కోపం పెంచుకున్నారు. ఈ మధ్యనే మొదటి భార్య మ ఎమరాలు పెళ్లి నిశ్చయం కావడంతో.. వెంటప్ప తన పేరు మీద ఉన్న ఇంటిని అమ్మి మనుమరాలు పెళ్లికి డబ్బులు ఇస్తానని బంధువుల వద్ద ఒప్పుకొన్నాడు. విషయం తెలుసుకున్న వెంకటప్ప కుమారులైన రాములు, శ్రీనివాస్‌లు తండ్రిపై కక్ష పెంచుకున్నారు. గురువారం ఉదయం వెంకటప్పను అతని కుమారులైన రాములు, శ్రీనివాస్ లు కలిసి రోకలి బండతో మోది, కత్తితో పొడిచి హత్య చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, చేసిన నేరం అంగీకరించినట్లు సీఐ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ శ్రీను తెలిపారు.

పోర్జరీ పట్టాపాస్‌బుక్‌తో భూమి ఆక్రమణకు యత్నం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త: ఫోర్జజీ పట్టాదారు పుస్తకాలు సృష్టించి ఓభూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నించిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ మలక్‌పేట్ తిరుమలహిల్స్‌కు చెందిన గుర్మగారి మనోహర్‌రెడ్డి ఘట్‌కేసర్ సర్వేనంబర్ 158/బి/పార్ట్/ఆలో 2-04 ఎకరాల భూమిని కొనుగోలు చేశాడు. గత రెండు సంవత్సరాలుగా పిట్టల ప్రభాకర్ అనే వ్యక్తి ఈభూమిలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. ఈనెల 10వ తేదీన సాయంత్రం 5:30 గంటలకు చాకలి నర్సింహులు (నిందితుడు) అనే వ్యక్తి భూమి వద్దకు వచ్చి ఈభూమికి తనకు చెందనదని సూపర్‌వైజర్ ప్రభాకర్‌కు తప్పుడు పట్టాదారు పాసుపుస్తకాలు చూపించాడు. ఈభూమిని విక్రయిస్తున్నాని చెప్పడంతో ప్రభాకర్ భూమి యాజమాని మనోహర్‌రెడ్డికి పోన్ చేసి విషయం తెలియజేశాడు. మనోహర్‌రెడ్డి భూమివద్దకు వచ్చి నర్సింహులు ఇచ్చిన పాసుపుస్తకాలను పరిశీలించగా తన పేరు మార్చి ఫోర్జరీ పీపీబీని సృష్టించినట్లుగా గుర్తించారు. తన భూమిని ఫోర్జరీ పట్టాదారు పుస్తకాలతో ఆక్రమించుకొని అమ్మడానికి ప్రయత్నించాడని భూమి యాజమాని మనోహర్‌రెడ్డి, నర్సింహులుపై ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపగా నర్సింహులు మరో వ్యక్తి శ్రీకాంత్‌తో కలిసి ఫోర్జరీ పీపీబీలను తయారు చేసినట్లుగా నిర్ధారించారు. యాజమాని మనోహర్‌రెడ్డి ఘట్‌కేసర్ మాధవరెడ్డి వంతెన సమీపంలోని తన భూమిని రెండు ఎకరాలు విక్రయిస్తున్నట్లు ఫేస్‌బుక్‌లో ప్రచారం చేసి పట్టాదారు పుస్తకాన్ని కూడా పోస్ట్ చేశారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం పెద్దచింతకుంటకు చెందిన చాకలి నర్సింహులు (29) భూమి అమ్మకం విషయాన్ని ఫేస్‌బుక్‌లో చూసి పట్టాదారు పుస్తకాన్ని జిరాక్స్ తీయించి నర్సాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఇంటర్నెట్ నిర్వహకుడు ఉసిరికపల్లి శ్రీకాంత్ (33)ని కలిసి పాసుబుక్‌లో అసలు యాజమాని పేరు బదులుగా తన పేరు మార్చాలని కోరడంతో కంప్యూటర్‌లో ఎంఎస్-పెయింట్‌లో పీపీబీ నర్సింహులు పేరుతో సృష్టించాడు. దీనిపై కేసు దర్యాప్తును పూర్తి చేసి ఫోర్జరీ పీపీబీతో భూమిని ఆక్రమించుకొని అమ్మడానికి ప్రయత్నించిన నర్సింహులు, పీపీబీ తయారు చేసిన శ్రీకాంత్‌లను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదానం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్‌లో శుక్రవారం 44 మంది రక్తదానం చేశారు. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపల్ 11 వార్డులో రెండు చోట్ల అంబేద్కర్ సంఘం, ఆదర్శయువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఘట్‌కేసర్ సామాజిక ఆరోగ్య కేంద్ర రక్తనిధి ప్రతినిధులు దాతల నుంచి 44 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈసందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాళ వేసి నివాళులు అర్పించి రక్తదాన శిబిరాలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు బండారి అంజనేయులు, కడుపొల్ల మల్లేశ్, మేకల పద్మారావు, కుతాడి రవీందర్, కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, మాజీ ఎంపిటిసి చిలూ 3రి గోపాల్‌రెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, నాయకులు మీసాల అరుణ్‌కుమార్, రొడ్డ యాదగిరి, సత్యనారాయణ, ఆదర్శ యూత్ అధ్యక్షులు కడుపొల్ల సుధాకర్, సభ్యులు నరేశ్, రాజు, రాజేశ్, ప్రవీణ్, గణేశ్, రాకేశ్, సందీప్, కరుణాకర్, నరేశ్, అజయ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం అంబేద్కర్ ప్లెక్సీ పటాలను పట్టణంలో డీజే శబ్దాల మధ్య ఊరేగింపు జరిపారు.

ఘట్‌కేసర్‌లో రక్తదాన శిబిరాన్ని సందర్శిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనిజంగయ్యయాదవ్, ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్లు

ఏ ముఖం పెట్టుకుని పల్లెనిద్ర చేస్తున్నారు

కుల్కచర్ల ఏప్రిల్ 14,ప్రభాతవార్త; ఏ ముఖం పెట్టుకుని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పల్లెనిద్ర చేస్తున్నావని పిఎసిఎస్ మాజి ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడి,మండల పార్టి అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ఎమ్మెల్యేని ఉద్దేశించి ప్రశ్నించారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ నిరుద్యోగుల భవిష్యత్‌పై పేపర్ లీకేజి పేరుతో విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసిన ప్రభుత్వంపై నోరుకూడా మెదపని ఎమ్మెల్యే ఇప్పుడు పల్లెలో తిరుగుతూ పల్లెనిద్ర పేరుతో డ్రామాలు ఆడుతున్నాడని వారు ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా భూదందాలు,భూ కబ్జాలు మాని ప్రజలకు సహకారం అందించడానికి కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టి యువనాయకుడు టి.రితిక్‌రెడ్డి,బ్లాక్‌బి అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్,స్థానిక ఎంపిటిసి ఆనందం,జనరల్ సెక్రటరి గోపాల్‌నాయక్,మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు రాంచందర్‌నాయక్,తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి ప్రాణం ఖరీదు 1లక్ష 60 వేలు ?

-వలస కూలీలపై వివక్ష ? -ఆర్ఎంపి డాక్టర్‌పై చర్యలు ఎక్కడ?

బొంరాస్‌పేట్,ఏప్రిల్14,ప్రభాతవార్త ః బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల గ్రామంలో ఒక ఆర్ఎంపి డాక్టర్ బాలునాయక్ నిర్లక్ష్యంతో వైద్యం వికటించి గురువారం నాడు 5 నెలల చిన్నారి మృతిచెందగా ఆ చిన్నారి ప్రాణం ఖరీదు 1లక్ష 60వేల రూపాయాలకు వెలకట్టినట్లు బాధిత కుటుంబసభ్యులు రోదిస్తున్నారు.మహబూబ్‌నగర్ జిల్లా అప్పరాలపల్లి గ్రామానికి చెందిన మహేశ్వరీ కుటుంబం హైదరాబాద్,బీజాపూర్ జాతీయ రహదారి మరమత్తుల పనుల నిమిత్తం తుంకిమెట్ల గ్రామం దగ్గరలో నివాసం ఉంటున్నారు.గురువారం నాడు మహేశ్వరీ తన కూతురు స్నేహలత అనే 5నెలల చిన్నారినివైద్యం కోసం తుంకిమెట్లలో ఉన్న ఆర్ఎంపి డాక్టర్ బాలునాయక్ దగ్గరకు తీసుకురావడం జరిగిందని,అక్కడ తెలిసి తెలియని వైద్యం చేయడంతో వైద్యం వికటించి చిన్నారి మృతి చెందడం జరిగిందని మహేశ్వరీ కుటుంబసభ్యులు తెలిపారు.అ విషయంపై గ్రామపెద్దల సమక్షంలో శుక్రవ

పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా రమేశ్ ఎన్నిక

శివారెడ్డిగూడలో నియామకపత్రం అందుకుంటున్న పెరిక రమేశ్

ఘట్‌కేసర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త: మేడ్చల్ జిల్లా పెరిక సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని బంధన్ ఫంక్షన్‌హాలులో జరిగిన పెరిక ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మద్ద లింగయ్య ఆధ్వర్యంలో ఎన్నికల కమిటీ సభ్యులు సుంచు ఊశయ్య, శ్రీరామ్, దయానంద్, అంద శ్రీనివాస్‌లు హాజరై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మేడ్చల్ జిల్లా పెరిక సంఘం అధ్యక్షులుగా ఘట్‌కేసర్‌కు చెందిన సోమసాని రమేశ్, ప్రధానకార్యదర్శిగా కొమిశెట్టి రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బేద అరవింద్‌లనే ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులు రమేశ్‌కు రాష్ట్ర నాయకులు నియామకపు పత్రాన్ని అందజేశారు. తనకు జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు రమేశ్ కృతజ్ఞతలు తెలియజేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర మహిళా నాయకురాలు అచ్చు అనిత, అసోసియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్, వర్కింగ్ ప్రెసిడెంట్ వాలిశెట్టి సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బోలిశెట్టి సతీష్, మాజీ అధ్యక్షులు ఊట్ల మల్లేశ్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు దాసరి జయప్రకాష్, కోశాధికారి దొంగరి మనోహర్, కార్యనిర్వహాక కార్యదర్శి కేత విజయ్‌కుమార్, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ నైపుణ్యతను పెంపొందించుకోవాలి

ఏయూలో అనురాగ్ అంగడిని ప్రారంభిస్తున్న హరియాణా అడిషనల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్

ఘట్‌కేసర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త: అసమానతలు లేని సమాజం కోసం అందరూ పాటుపడాలని హరియాణా రాష్ట్ర ప్రభుత్వ అదనపు ముఖ్య కార్యదర్శి డాక్టర్ రాజశేఖర్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే అనురాగ్ అంగడిని ఆయన రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని ఇక్కడ అంగడిలో అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను విక్రయిస్తున్నారు. ప్రముఖ దళిత ఉద్యమకారుడు వసంత్‌మూన్ రాసిన డాక్టర్ అంబేద్కర్ జీవిత చరిత్ర, నేషనల్ బుక్ ట్రస్ట్ ప్రచురించిన అశోక స్తంభం యొక్క ప్రతిరూపం తదితర పుస్తకాలను విద్యార్థులు హైదరాబాద్‌తో పాటు పలుచోట్ల విక్రయిస్తున్నారు. విద్యార్థులు మార్కెటింగ్‌లో అనుభవాన్ని పొందేలా చేయడమే దీని ఉద్దేశమని, రోల్ ప్లేస్, సిమ్యులేషన్స్ ద్వారా కార్యాచరణలో చేపట్టడంపై వర్క్ షాప్ నిర్వహించారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సీఈఓ శ్రీకాంత్‌సిన్హా మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తిగా స్వయం నిర్మిత వ్యక్తులుగా మారేందుకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏయూ ఉపకులపతి రామచంద్రం, మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ ఉట్ల బాలాజీ, విభాగాధిపతి డాక్టర్ విష్ణువందన, స్ట్రాటజీ అండ్ ప్లానింగ్ డైరక్టర్ అనురాగ్ పల్లా, అడ్మిషన్స్ డీన్ మహిపతి శ్రీనివాస్‌రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బావిలో పడి వ్యక్తి మృతి

పెద్దేముల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త: బావిలో పడి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ అన్వేష్‌రెడ్డి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ గ్రామానికి చెందిన బోయిని శ్రీనివాస్ తన పొలం వద్ద పీర్లను ఏర్పాటు చేసి దావత్(కందురు) ఏర్పాటు చేశారు. అట్టి దావత్‌కు శ్రీనివాస్‌కు బందువైన ధారూర్‌కు చెందిన తిరుపతి శ్రీనివాస్ (36) వచ్చి పొలం వద్ద ఉన్న బావిలో స్నానానికి వెళ్ళి మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న పెద్దేముల్ ఎస్ఐ అన్వేష్‌రెడ్డి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని తాండూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

పూడూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని అంగడిచిట్టంపల్లి, పూడూరు, మంచన్‌పల్లి, కండ్లపల్లి, కంకల్, చింతల్‌పల్లి, కడ్మూరు, చెన్‌గోముల్, పెద్దఉమ్మెంతాల్, తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం ప్రపంచ దేశాల రాజ్యాంగాలను అధ్యాయనం చేసిన ఆయన కులమతాలకు అతీతంగా, ధనిక, పేద వర్గాలకు సమన్యాయం చేకూర్చాలన్న సదుద్దేశంతో తరతరాలకు ఉపయోగపడే విదంగా భారత రాజ్యాంగాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్‌బుయ్యని మనోహర్‌రెడ్డి, మండల పరిషత్తు అద్యక్షుడు పూడుగుర్తి మల్లేశం, అంబేద్కర్ జాతీయ సేవారత్న అవార్డు గ్రహిత, హైకోర్టు న్యాయవాది కడ్మూరు ఆనందం, మండల స.హ చట్టం కన్వీనర్ దేవనోనిగూడెం వెంకటయ్య, పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, మాజీ చైర్మన్ పి నర్సింహ్మారెడ్డి, సర్పంచ్‌లు అంజనేయులు, యు బుచ్చన్న యాదవ్, శ్రీధర్‌గుప్తా, పూడూరు ఉప సర్పంచ్ టి రాజేందర్, మాజీ సర్పంచ్ పెంటయ్య, వివిద పార్టీల నాయకులు నీరటి నర్సింలు, రమేష్, లక్కం సత్యనారాయణ, ముక్కంటి, రవిందర్, రాజేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళ్లు అర్పిస్తున్న హైకోర్టు న్యాయవాది ఆనందం నాయకులు. తదితరులు

ఘట్‌కేసర్‌లో అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న జడ్పీఫ్లోర్‌లీడర్ హరివర్ధన్‌రెడ్డి (ఇన్‌సెట్‌లో అన్నదానం చేస్తున్న దృశ్యం)

ఘట్‌కేసర్ పురపాలక సంఘం కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ వైస్‌పర్సన్ పావనియాదవ్, కమీషనర్ వేమనరెడ్డి, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు, సిబ్బంది

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

మేడ్చల్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు

బాసురేగడి గ్రామంలో నివాళులర్పిస్తున్న నేతలు

శామీర్‌పేట మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎంపిపి, జడ్పీటిసి, సిఐ, ఎంపిటిసిలు, సర్పంచులు, దళితసేన, దళితసమాఖ్య నాయకులు వలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు

అన్నోజిగూడలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నాగారం సెరినిటీ పాఠశాలలో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంతరెడ్డి

ఘట్‌కేసర్‌లో

ఘట్‌కేసర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో శుక్రవారం భారతరత్న అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఘట్‌కేసర్ మున్సిపల్, పలు గ్రామాల్లో బాబాసాహెబ్ జయంతిని వాడవాడలా జరుపుకున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల నేతలు అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాళలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఘట్‌కేసర్, ఎన్ఎఫ్‌సీనగర్, కొండాపూర్, ఎదులాబాద్, చౌదరిగూడ, ఘణాపూర్, వెంకటాపూర్‌లలో అంబేద్కర్ జయంతి జరిపారు. ఘట్‌కేసర్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన జయంతిలో మేడ్చల్ జడ్పీఫ్లోర్ లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, కడుపొల్ల మల్లేశ్, మేకల పద్మారావు, షేక్ జహంగీర్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు సగ్గు అనిత, మేకల నర్సింగ్‌రావు, చిలూ ్కరి గోపాల్‌రెడ్డి, నర్రి శ్రీశైలం, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సామ రాం మోహన్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శుశాంత్‌గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, ప్రధానకార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, నాయకులు మీసాల మల్లేశ్, ఎం.అరుణ్‌కుమార్, ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, మాజీ ఉపసర్పంచులు చిలూ ్కరి మచ్చేందర్‌రెడ్డి, వేముల సత్తయ్యగౌడ్, డీపీసీ మాజీ సభ్యులు ఎన్‌వై. భానుప్రకాష్, వార్డుసభ్యులు చిలుగూరి భాస్కర్, మాజీ మామిండ్ల ముత్యాలుయాదవ్, బర్ల దేవేందర్, రాంపల్లి జగదీష్‌గౌడ్, నాయకులు బండ్లగూడెం నాగేశ్‌గౌడ్, సగ్గు శ్రీనివాస్, బర్ల రాధాకృష్ణ, కవాడి మాధవరెడ్డి, నానావత్ సురేశ్ నాయక్, మల్లికార్జునరాజు, బర్ల హరిశంకర్, విజయ్‌గౌడ్, శ్రీనివాస్, శ్రావణ్, బొక్క రవీందర్‌రెడ్డి, సత్యనారాయణ, చందర్‌సింగ్, కె.సుధాకర్, మధుసూధన్‌రెడ్డి, ఎం.కార్తీక్ యాదవ్, కె.రాజు, గోదా సురేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఎం.ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎదులాబాద్, మర్రిపల్లిగూడలో ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ఎంపిటిసి గట్టగళ్ల రవి, ఎస్ఐ దనంజయ, మండల బిజెపి అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు, వార్డుసభ్యులు, సోసైటీ డైరక్టర్లు అంబేద్కర్ జయంతిలో పాల్గొన్నారు. చౌదరిగూడ గ్రామపంచాయతీ ఆవరణలో, సాదత్‌ఆలీగూడలో సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్, వార్డుసభ్యులు అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన అనంతరం గ్రామసభలో పాల్గొన్నారు.

కీసరలో....

కీసర, ఏప్రిల్14, ప్రభాతవార్తః ప్రతి యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని నాగారం మన్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లిలో అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వాణిరెడ్డి, కౌన్సిలర్లు చింతల సరిత, తిరువెంగళ లక్ష్మీ, గోక కళావతి, ఏలిజాల నాగేష్, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, మేనేజర్ చంద్రశేఖర్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దమ్మాయిగూడ మున్సిపాలటీలోః

అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద ఆయన చిత్ర పటానికి మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కమీషనర్ స్వామి, డిఈ సుమతి, మేనేజర్ వెంకటేషం, కౌన్సిలర్లు నాగాయపల్లి సుజాత శ్రీనివాస్, కొత్త హేమలత శ్రీనివాస్‌గౌడ్, కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్, మంగళపురి వెంకటేష్, గోగుల సరిత, గురువెళ్లి వెంకటరమణ, వసుపతి రమేష్‌గౌడ్, రామారం శ్రీహరిగౌడ్, బిఆర్ఎస్ నాయకులు సంపనబోలు హరిగౌడ్ పాల్గొన్నారు.

నాగారం సెరినిటీ పాఠశాలలో ....

అంబేద్కర్ ఆశయ సాధనలో యువత నడుం బిగించాలని నాగారం సెరినిటీ ముఖ్య కార్యదర్శి నోముల వసంతరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాగారం సెరినిటీ పాఠశాలలో అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేడ్చల్ మండలంలో

మేడ్చల్, ఏప్రిల్ 14. ప్రభాతవార్త ః మేడ్చల్ మండలంలో శుక్రవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మండలం, మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ప్రజా ప్రతినిదులు, నాయకులు ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రిజత రాజమల్లారెడ్డి, ఎంపిడివో పద్మావతి, పట్టణంలో మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, కౌన్సిలర్లు, మాజీ జడ్పిటిసి శైలజ, నాయకులు సత్యనారాయణ, విజయ్‌రావు తదితరులు పాల్గొన్నారు. అదే విదంగా డబిల్‌పూర్, పూడూర్, ఎల్లంపేట, గౌడవెల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు గీత భ్యారెడ్డి, బాబు యాదవ్, వెన్నెల, సురేందర్ ముదిరాజ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు రాజమల్లారెడ్డి, జగన్‌రెడ్డి, సంజీవరావు, వార్డు సభ్యులు, ఆయా పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు. అదే విదంగా గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని బాసురేగడి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామంలో బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు కోమలత, అబ్బుఖాన్, విజయ్, ఆరోగ్యం, అశోక్, వెంకటేష్, సుధాకర్, ఏళి స్వామి, సురేష్, రాజు, ప్రశాంత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేట ఉమ్మడి మండలంలో.....

శామీర్‌పేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనిత్‌లాలయ్య, శామీర్‌పేట సిఐ సుధీర్‌కుమార్‌లు పేర్కొన్నారు. శుక్రవారం శామీర్‌పేట మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగ ఆయన విగ్రహానికి పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా దళితసేన ప్రధాన కార్యదర్శి తుంకి మల్లేశ్ అధ్యక్షతన అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగ సమావేశం జరిగింది. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ సమానత్వం కోసం పాటు పడిన మహనీయులు అంబేద్కర్ అని ఆయన స్ఫూర్తిని తీసుకుని ముందుకు సాగుతున్నట్లు వివరించారు. కుల, మతాలకు అతీతంగ అన్ని వర్గాల శ్రేయస్సు కోసం రాజ్యాంగాన్ని రచించి ప్రజాస్వామ్య దేశానికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అన్ని వర్గాల వారికి రిజర్వేషన్లు ప్రాధాన్యతను గుర్తించటం జరుగుతుందన్నారు. విద్య, ఉద్యోగం, రాజకీయంలోనూ పరిపాలన పరంగ రిజర్వేషన్లు కల్పించటం వల్లనే ఉద్యోగాల్లో కొందరు, రాజకీయంలో ప్రజాప్రతినిధులుగా రాణించటం జరుగుతుందని అన్నారు. అందరు చదువుకుంటేనే భవిష్యత్‌లో మంచి సమాజం ఏర్పడుతుందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతామని వారు అన్నారు. శామీర్‌పేట మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ భవన నిర్మాణం అవసరమని జిల్లా దళితసేన ప్రధాన కార్యదర్శి తుంకి మల్లేశ్ పేర్కొనగా దీనికి జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, జడ్పీఫ్లోర్‌లీడర్ హరివర్ధన్‌రెడ్డిలు తాము భవన నిర్మాణంకు చేయూత నిస్తామని, జడ్పీనుంచి 10లక్షల రూపాయలు మంజూరు ఉన్నట్లు వివరించారు. అదే విధంగ పాల్గొన్న ఎంపి రేవంత్‌రెడ్డిని భవన నిర్మాణంకు నిధులు కావాలని కోరగా ఆయన స్పందించి 15లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయటంతో దళితసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దళితసేన ప్రధాన కార్యదర్శి తుంకి మల్లేశ్, దళిత సమాఖ్య బిఎన్.రాంమోహన్, ఓంప్రకాశ్‌లు అంబేద్కర్ చేసిన సేవలను స్మరించి వివరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎంపిటిసిలు డి.సాయిబాబు, ఎస్.అశోక్‌రెడ్డి, సర్పంచు ఎస్.మోహన్‌రెడ్డి, ఎంసిపల్లి వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్(జంగయ్యయాదవ్), టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, మండలాల వివిధ పార్టీల అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, కైర యాదగిరి, బి.జైపాల్‌రెడ్డి, బి.నర్సింలుయాదవ్, మాజీ జడ్పీటిసి పి.బాలేశ్, దళితసేన నాయకులు కైర గణేశ్, తుంకి బిక్షపతి, బి.నాగరాజు, హరగోపాల్, బిక్షపతి, నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, నాగేశ్వర్‌గౌడ్, భరత్‌సింగ్, మధుసూదన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, యాదగిరి, మాజీ సర్పంచులు బి.కిషోర్‌యాదవ్, ఎల మల్లేశ్, కైర రమేశ్, నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, ఎండి అప్జల్‌ఖాన్, భాస్కర్‌గౌడ్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగ శామీర్‌పేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ..శామీర్‌పేట గ్రామంలో జరిగిన అంబేద్కర్ జయంతి సందర్భంగ అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, ఎంపిటిసి డి.సాయిబాబు, ఉపసర్పంచు ఎన్.రమేశ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, నాయకులు ఎండి.అప్జల్‌ఖాన్, వెంకట్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, మహేందర్‌యాదవ్, వైస్‌గౌడ్, ఉప్పలయ్య, శ్రీకాంత్‌గౌడ్, డి.నవీన్, బి.రవీందర్, బి.వెంకటేశ, బిక్షపతి, భాస్కర్, రాజు, పలువురు వార్డుసభ్యులు, నాయకులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దళిత నాయకులు బి.రవీందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం జరిగింది. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని వివిధ గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, పలు సంఘాల వారు పాల్గొన్నారు.

పోచారం మున్సిపల్‌లో....

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త: పోచారం మున్సిపల్‌లో బాబా సాహెబ్ బీఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ, మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్ర పటానికి మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీనర్సింహ కాలనీ, రాజీవ్ గృహకల్ప కాలనీ, నారపల్లి తదితర చోట్ల జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో చైర్మన్ పాల్గొని అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, నాయకులు మాజీ సర్పంచ్ గాంధారి లక్ష్మీనారాయణ, చిన్న నర్సింహులు గౌడ్, బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, అబ్బవతి నర్సింహ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర రాజు, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తదితరులు రాజీవ్ గృహకల్ప కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు నానావత్ సురేశ్ నాయక్ పలుచోట్ల జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

పోచారం సంస్కృతి టౌన్‌షిప్‌లో...

మున్సిపల్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ కాలనీలో కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్‌రావు అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాలనీలోని దేవాలయానికి మసీదుకు, చర్చికి మంచినీటి సౌకర్యం కల్పిస్తు ఏర్పాటు చేసిన నల్లాను కౌన్సిలర్ ప్రారంభించారు. ప్రార్థన మందిరాలకు తాగునీటి వసతి లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడేవారని కౌన్సిలర్ అన్నారు. నిరంతం తాగునీరు సరఫరా అయ్యేలా పైపులైన్ ఏర్పాటు చేసి నీటి సౌకర్యం కల్పించినట్లు కౌన్సిలర్ తెలిపా రు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

బషీరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త: అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను బషీరాబాద్ అయ్యప్ప స్వామి ఆలయంలో కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ఈ పూజలో అయా గ్రామాల నుండి అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజ అనంతంరం అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయండి

దోమ. ఏప్రిల్ 14 ప్రభాతవార్త : మండల పరిదిలోని ఆయా గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిపారు. మండలములోని అయినాపూర్, దోమ, మోత్కూర్, దాదాపూర్, దిర్సంపల్లి, ఉట్‌పల్లి, కిష్టాపూర్, గ్రామాలలో ఘనంగా జరిపారు. ఈ సందర్భముగ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను సాదించుటకు అందరు కృషి చెయ్యాలని తెలిపారు. డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి మాట్లాడు తూ రాజ్యంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బడుగు బలహిన

జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబెద్కర్ జయంతి వేడుకలు

చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు ప్రకాష్, పాండురంగారెడ్డి

చేవెళ్ల మండల కేంద్రంలోని చేవెళ్ల మున్సిఫ్ కోర్టు ఆవరణలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న చేవెళ్ల కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు యాదిరెడ్డి,కార్యదర్శి చంద్రశేఖర్, ఉప కార్యదర్శి మల్లేష్‌గౌడ్, ప్రొబేషనర్ శ్రీనివాస్,లైబ్రేరియన్ యాదగిరి,న్యాయవాదులు చంద్రశేఖర్, సత్యానందం, రామక్రిష్ణ, జైపాల్,మల్లేష్ యాదవ్, సురేష్,కుమార్, ప్రకాశం

నందిగామలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితరులు

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే, తదితరులు

పెద్దతుప్పరలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ ,తదితరులు

శంషాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి,తదితరులు

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న ప్రజా ప్రతినిధులు

అకులమైలారంలో జరిగిన వేడుకలు

కొందుర్గులో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పెద్దమంగళారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహాని ఆవిష్కరించిన ఈ కార్యాక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, జెడ్పిచైర్‌పర్సన్, అనిత, సర్పంచ్ నర్రోత్తంరెడ్డి, తదితరలు

అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలు అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, ప్రజలు

పండుగలా అంబేద్కర్ జయంతి వేడుకలు

జిల్లెడు చౌదరిగూడ మండలంలో

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 14,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆ యా గ్రామాల్లో శుక్రవారం రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబెద్కర్ 132వ జయంతి కార్యక్రమాలను ఘనంగ జరు పుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యాద్ హాఫీజ్ ఆధ్వర్యంలో అంబె ద్కర్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎదిర సర్పంచ్ బాల్‌రాజు, పీఎసిఎస్ డైరెక్టర్ జబ్బార్, నాయకు లు బంగారు రాములు, పటకంటి వెంకటేష్, గౌస్, లక్ష్మ య్య, తదితరులు పాల్గొన్నారు.

